




## గృహ లబ్ధిదారులకు అవగాహన

**ప్రజాశక్తి-నెల్లూరు**: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో నిర్మించిన గృహాలను లబ్ధిదారులకు అందించేందుకు అవసరమైన చర్యలు వేగవంతం చేసి, లబ్ధిదారులు ఇళ్లను సొంతం చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలని కమిషనర్ సూర్యతేజ అధికారులను ఆదేశించారు. స్థానిక వెంకటేశ్వరపురం లే అవుట్ లో లబ్ధిదారులతో అవగాహనా సదస్సును శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మెప్మా విభాగం ద్వారా రుణాలను సులభతరంగా అందుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించామని తెలిపారు.కార్యక్రమంలో హౌసింగ్ ఏ.ఈ మధుసూదన్ రావు, ఇన్‌ఛార్జి డి.ఈ.ఈ మనోజ్ కుమార్, మెప్మా సి.ఎం.ఎం పెంచలయ్య, నగర పాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్

# మైపాడు రోడ్డుకు మోకాలడ్డు..!

**నెల్లూరు- మైపాడు బీచ్ రోడ్డు ఆధునికీకరణ పనులకు మోకాలడ్డుతున్నారు... 2023 నవంబర్‌లో టెండర్లు ఫైనల్ అయినప్పటికీ గత ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు సరిగా ఇవ్వకపోవడం, ఎన్నికల కోడ్‌తో నిలిచిపోయాయి... ఇప్పుడు ఆ పనులు చేయడానికి కాంట్రాక్టర్ ముందుకొస్తే అనేక అడ్డంకులు కలుగుతున్నట్లు తెలుస్తోంది. రూ.35.82 కోట్లతో పనులు జరగాల్సి ఉండగా అధికారపార్టీ నేతల జోక్యంతో పనులు నిలిచిపోయాయని ప్రచారం సాగుతోంది. ఈ పనుల్లో తమకు పర్సంటేజ్ లేదా కాంట్రాక్ట్ వదిలి వెళ్లాలనే డిమాండ్ చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు పక్కన పడేశారనే తెలుస్తోంది. మైపాడు పర్యాటన అభివృద్ధికి ఈ రోడ్డు ఎంతో కీలకం. కొందరు అధికారపార్టీకి చెందిన వ్యక్తుల వ్యవహారశైలీ కారణంగా ఆలస్యం అవుతుందనే ఆరోపణలు వస్తున్నాయి.**

**ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి**



నెల్లూరు- మైపాడు రోడ్డు



మైపాడులో ప్రయివేటు వ్యక్తులకు అప్పగించిన హరిత రిసార్ట్స్

మైపాడు బీచ్ పర్యటక శోభ సంతరించుకుంటుంది... రాష్ట్ర వ్యాపితంగా బీచ్‌లు అభివృద్ధిలో భాగంగా ఓ ప్రయివేటు కంపెనీ బీచ్ రీసార్ట్‌ను వేగంగా అభివృద్ధి చేస్తుంది. మైపాడులో 2014లో అప్పటి ప్రభుత్వం హరిత అతిథి గృహాల పేరుతో రిసార్ట్‌లు అభివృద్ధి చేసినా అనంతరం శిథిలావస్థకు చేరు కున్నాయి. ఇటీవల నూతన ప్రభుత్వం వచ్చాక విజయవాడకు చెందిన ప్ర ముఖ వ్యాపారవేత్త రాష్ట్ర వ్యాపితంగా హరిత అతిథి గృహాలను లీజుకు తీసుకున్నారు. మైపాడ్‌లో ఉన్న రిసార్ట్‌ల్లో గదులతోపాటు, కళ్యాణ మండపం , ఇతర హంగులు ఏర్పాట్లు చేసు_న్నారు. వివాహాలు, పుటనరోజు వేడుకలు, ఆఫీసు మీటింగ్‌లు, ఇతర ఫంక్షన్లు జరుపుకునేలా ఇక్కడ ఏర్పాట్లు సాగుతున్నాయి. జిల్లాలోని అన్ని బీచ్‌ల కన్నా మైపాడు బీచ్ ఆహ్లాదం తోపా టు, పర్యాటకులకు సంతోషం కలిగిస్తోంది. నూతన ప్రభుత్వం పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. మరో ఆర్నెల్లలో మైపాడు బీచ్ రూపు రేఖలే మారిపోనున్నాయి...

**రూ.35.82 కోట్లతో మైపాడు రోడ్డు..!**

మైపాడు పర్యాటన అభివృద్ధిలో భాగ౦గా నెల్లూరు - మైపాడు రోడ్డుకు మంచి రోజులొచ్చాయి. 2023 నవంబర్‌లో ప్రభుత్వంలో ఈ రోడ్డుకు టెండర్లు పిలిచింది. రోడ్డును వెడల్పు చేయడంతోపాటు, బలంగా నిర్మించడానికి కిలో మీటర్ 2-500 నుంచి 22-200 వరకు రోడ్డు వేయడానికి టెండర్లు పిలిచారు. రూ.35 కోట్లు, 82 లక్షలా 24 వేలతో టెండర్లు పిలిచారు. నాలుగు శాతం లెస్‌తో నెల్లూరు నగరానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ టెండర్ దక్కించుకున్నారు. అయితే గత ప్రభుత్వంలో కాంట్రాక్టర్లకు సక్రమంగా బిల్లులు చెల్లించకపోవడం, ఆలస్యం కావడం వంటి కారణాలతో పనులు ప్రారంభం కాలేదు. ఇంతలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఈ రోడ్డు పనులు ముందుకు సాగలేదు.

**మైపాడు రోడ్డుకు మోకాలడ్డు...!**

వైసిపి ప్రభుత్వం రోడ్లను నిర్లక్ష్యం చేసింది. కాంట్రాక్టర్లు పనులకు ముందుకు రాలేదు. అప్పట్లో టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు ఇప్పుడు ప్రభుత్వంలో ఇబ్బందులు పడుతున్నారనే విమర్శలున్నాయి. నెల్లూరు- మైపాడు రోడ్డు పనులకు దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు చేయ డానికి ముందుకు రాగ అధికార పార్టీకి చెందిన ఒక నాయకుడు అడ్డుపడ్డారనే ప్రచారం సాగుతోంది. కాంట్రాక్ట్‌లో తనకు ఐదు శాతం ఇవ్వాలని, లేదా కాంట్రాక్ట్ వదులు కుంటే తాను చేసుకుంటానని బెదిరింపులకు దిగారనే తెలుస్తోంది. ప్రభుత్వం ఏర్పాటు జరిగిన వంద రోజులు గడుస్తున్నా గత ప్రభుత్వంలో టెండర్లు పిలిచిన ఇప్పటి వరకు పనులు జరగకపోవడంతో అనేక అనుమానాలు వస్తున్నాయి. ఉన్నతాధికారుల జోక్యం చేసుకొని నెల్లూరు - మైపాడు రోడ్డుకు మోక్షం కల్పించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

◆రూ.35.82 కోట్లతో టెండర్లు ఖరారు
◆ అధికారపార్టీ నేత జోక్యంతో బ్రేక్
◆బీచ్ రిసార్ట్‌లో ఆధునిక హంగులు



క్రికెట్ జట్టుకి ఎంపికైన బాలికలు వీరే

## జిల్లా బాలబాలికల క్రికెట్ జట్ల ఎంపిక

**ప్రజాశక్తి-కందుకూరు**: ఉమ్మడి ప్రకాశం జిల్లా. అండర్ 19. ఎస్ జి ఎఫ్. క్రికెట్ సెలక్షన్స్ శనివారం కందుకూరు టి ఆర్ ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగాయి. ఈ సెలక్షన్స్ లో ఉమ్మడి ప్రకాశం జిల్లా నుండి. బాల బాలికలు సుమారు 70 మంది పాల్గొన్నారు. ఈ సెలక్షన్స్ లో ప్రతిభ కనబరిచిన బాల బాలికలను. ప్రకాశం జిల్లా జట్టుకు ఎంపిక చేయడం జరిగింది. ఈ జట్లు. త్వరలో జరుగు 68వ అండర్ 19 ఎస్ జి ఎఫ్. స్టేట్ ఛాంపియన్షిప్లో పాల్గొంటాయి. ఈ పోటీలు కృష్ణా జిల్లాలో త్వరలో జరుగుతాయని డిఐ ఈ ఓ. శ్రీనివాస రావు, ఆర్ ఐ ఓ సాయమన్ విక్టర్ తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఆర్. కళాశాల ప్రిన్సిపల్ ఓరుగంటి వెంకటేశ్వరరావు పాల్గొని జిల్లా జట్లు బాగా ఆడి విజయం సాధించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల పీడీ తొట్టెంపూడి సుబ్బారావు, కంభం కళాశాల పీడీ. మురళీకృష్ణ, స్కూల్ గేమ్ సెక్రటరీ ఈదర. చింపారెడ్డి పర్యవేక్షణలో సెలక్షన్స్ నిర్వహించారు. క్యాక్రంలో సుధాకర్. ఓంకారం. పాల్గొన్నారు.



-పురస్కారం అందుకుంటున్న రవ్వా

## రవ్వా శ్రీనివాసులకు జాతీయ పురస్కారం

**ప్రజాశక్తి-కందుకూరు**: పట్టణానికి చెందిన శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులుకు శనివారం చిలకలూరిపేట లోని దత్త సాయి సన్నిధిలో శ్రీ షిర్డీ సాయిబాబా 189 వ జయంతి సందర్భంగా చిలకలూరిపేట శాసన సభ్యులు పత్తిపాటి పుల్లారావు సమక్షంలో జాతీయ ఉత్తమ సేవా పురస్కారం అందుకోవడం జరిగింది.అవార్డు గ్రహీత రవ్వా శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీ సాయి మహానుభావా అవార్డుకు నేను చేస్తున్న వివిధ రకాల భక్తి సేవా కార్యక్రమాలను గుర్తించి తనను ఎంపిక చేసిన పూసపాటి బాలాజీకి కృతజ్ఞతలు తెలిపారు.

# కావలి పట్టణ సిపిఎం మూడవ మహాసభ

**ప్రజాశక్తి-కావలి**



మహాసభకు హాజరైన నాయకులు

సిపిఐ(ఎం) కావలి పట్టణ మూడో మహాసభ శనివారం వెలగా శివరామసుబ్బయ్య భవనం (సిపిఐఎం ఆఫీస్)లో ఎస్.వెంకయ్య అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు హాజరయ్యారు. తొలుత అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, సంతాపం తెలియజేశారు. ఈసందర్భంగా మూలం రమేష్ మాట్లాడుతూ మూడు సంవత్సరాలకు ఒకసారి మన పార్టీమహాసభలు జరుపుకుంటామని, ఇది మన పార్టీ నిర్మాణంలో ఒక భాగం అన్నారు. ఈ మహాసభలు రాబోవు రోజులలో ప్రజా కార్మిక ఉద్యమాలకు ముఖ్యంగా పార్టీ పెరుగుదలకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా మనపార్టీ దేశరాజకీయాలలో కీలకంగా వ్యవహరిస్తుందని మత పార్టీలను వెనకకు నెడుతూ, దేశ సంపదను బడా పారిశ్రామికవేతల చేతుల్లోకి వెళ్లకుండా అడ్డుకట్ట వేస్తున్నామన్నారు. కమ్యూనిజానికి కాలం చెల్లిందని వ్యక్తులు ప్రచారం చేశారన్నారు. కమ్యూని జా నికి కాలం చెల్లలేదని ఇటీవల కమ్యూనిస్టు దేశాలు కొన్ని ఏర్పడడం నిదర్శనమని తెలిపారు. మన పార్టీ దేశ ప్రయోజనాలతో పాటు ప్రభుత్వాలు అనుసరించే ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందన్నారు .కేంద్రంలో పరిపాలించే ఎన్‌డిఎ కూటమి మత విద్వేషాలను రెచ్చగొడుతుందని దీనివలన ప్రజల ఐక్యత దెబ్బతింటుందన్నారు. ఈ విధానాలను కార్యకర్తలు తిప్పి కొట్టాలని, మత పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పేటట్లు మన కృషి ఉండాలన్నారు. మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇప్పుడు ఏర్పడుతున్న నూతన కమిటీ ప్రజా సమస్యలు గుర్తించి ఎప్పటికప్పుడు పోరాటాలు కొనసాగించాలన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ పెరుగుదలకు కృషి చేయాలని, ఐక్యతతో పోరాటాలను ముందుకు తీసుకుని పోవాలన్నారు. పరిపాలిస్తున్న మత పార్టీలకు ప్రజా పోరాటాల ద్వారానే తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు టి.మాల్యాద్రి, వి. మల్లికార్జునరావు, పి.తిరుపాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక:**

పసుపులేటి పెంచలయ్య కార్యదర్శిగా, వై.కృష్ణ మోహన్, జి. మధుసూదన్ రావు, బి.కృష్ణయ్య, జలదంకి బాబు, మేడ వెంకటేశ్వర్లు, రాజ్యలక్ష్మి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితోపాటు ఆహ్వానితులుగా ఎస్ వెంకయ్యను ఎన్నుకోవడం జరిగింది. వీరితోపాటు జిల్లా మహాసభలకు ప్రతినిధులను కూడా ఎన్నుకున్నారు.

## మైక్రో ఇరిగేషన్ పథకం లక్ష్యాన్ని అధిగమించాలి

**ప్రజాశక్తి-నెల్లూరు**: జిల్లాలో ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటి పారుదల పథకం కింద జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులు ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని శంకరన్ హాల్ లో ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటిపారుదల పథకం కింద ఉద్యానవన పంటలకు మైక్రో ఇరిగేషన్ సౌకర్యం కల్పించడానికి తీసుకోవాల్సిన చర్యల పై మైక్రో ఇరిగేషన్ అధికారులు, మైక్రో ఇరిగేషన్ కంపెనీల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ సంవత్స రానికి 10వేల 500 హెక్టార్లలో మైక్రో ఇరిగేషన్ సౌకర్యం సౌకర్యం కల్పించ డానికి ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. అయితే ఇప్పటి వరకు8వేల161 హెక్టార్లల భూములను రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మైక్రో ఇరిగేషన్ అధికారులు 1523 హెక్టార్లలో మైక్రో ఇరిగేషన్ అందించడానికి ప్రాథమిక తనిఖీలు చేపట్టడం జరిగిందని ఆయన చెప్పారు. 240 హెక్టార్లలో ఉద్యాన పంటలకు మైక్రో ఇరిగేషన్ సౌకర్యం అందించడానికి నాన్ సబ్సిడీ నగదును జమ చేశామని తెలిపారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ ఆపాలి


**పజాశక్తి-నెల్లూరు** :రాష్ట్రంలోని విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ను ప్రయివేటీకరణ నిర్ణయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపాలని, విద్యార్థి యువజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక సంతపేట సిపిఐ ఆఫీసులో శనివారం అఖిలపక్ష విద్యార్థి యువజన సంఘాల నాయకుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమణ, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నాలు మాట్లాడారు. విశాఖపట్నం ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ ఆపాలని అక్టోబర్ 1వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల సంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థి యువజన, వామపక్ష నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు**: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరీ బాధ్యతని కృష్ణపట్నం పోర్టు సీఈఓ జగదీష్ పటేల్ పేర్కొన్నారు. శనివారం కృష్ణపట్నం పోర్టులో "స్వచ్చత్ హి సేవా" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సీఈఓ జగదీష్ పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. కేంద్ర ప్రభుత్వం సూచన మేరకు దేశం మొత్తం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "స్వచ్చత్ హి సేవ "కార్యక్రమాన్ని పోర్టులో నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సూచిం చారు.పాలిస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించుకొని మొక్కలు పెంపకం చేపట్టి వాటిని సంరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ పరిసరాలను క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచుకోవాలని సూచించారు. పోర్టులో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు పెంపకంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేకంగా ఒక విభాగం పనిచేస్తోందని వివరించారు. స్వచ్చత్‌హి సేవా కార్యక్రమంలో భాగంగా పోర్టులో పలు ప్రాంతాల్లో వ్యర్థాలను తొలగించారు. పోర్టులోని పలు ప్రాంతాల్లో అదాని కృష్ణపట్నంపోర్ట్ సీఈఓ జగదీష్ పటేల్, సిఓఓ రాజన్‌బాబు మొక్కలు నాటారు. అంతరం పర్యావరణాన్ని కాపాడుకోవాలంటూ ఉద్యోగులు పోర్టులో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఈహెచ్ఎస్ మేనేజర్ బొల్లా శ్రీను, వెంకటేష్, భాస్కరన్, మృత్యుం జయరామ్, గంగా సతీష్, కె. రాంబాబు, ఎం. శ్రీనివాస్‌రావ్, వివిధ విభాగాలు హెచ్‌ఒడిలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా గుర్రం జాషువా జయంతి

**ప్రజాశక్తి-నెల్లూరు** :కె.వి.పి.ఎస్, ప్రజానాట్యమండలి జిల్లా కమిటీలు సంయుక్తంగా నగరంలోని జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహం సెంటర్ సమీపంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో విశ్వ నరుడు నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 129వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా జాషువా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శులు ఆలూరు తిరుపాలు, జి. శేషయ్యలు మాట్లాడుతూ గత 100 సంవత్సరాల క్రితమే కుల వివక్షకు అంటరానితనానికి వ్యతిరేకంగా ఆర్థిక అసమానతలకు వ్యతిరేకంగా బ్రాహ్మణ ఆధిపత్య భావజాలానికి వ్యతిరేకంగా తన కవిత్వాన్ని ఆయుధంగా చేసుకొని చీల్చి చెండాడిన మహనీయుడని గుర్రం జాషువా అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకొని పోవడమే అందరి కర్తవ్యమన్నారు. కార్యక్రమంలో కె.వి.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు నేలపాటి రఘురామయ్య, నాయకులు గోని దయాకర్, శ్రీపతి వెంకయ్య, దారా శివయ్య, మల్లె సింహగిరి, ప్రజానాట్యమండలి జిల్లా మాజీ అధ్యక్షులు పి విజయకుమార్, జి.బుజ్జయ్య, నజీర్, జి.సురేష్, పల్లం.వెంకయ్య, భాస్కరయ్య, ఈదూరు.మస్తాయ్య తదితరులు పాల్గొన్నారు.



నెల్లూరులో నివాళులర్పిస్తున్న నాయకులు.

**ప్రజాశక్తి-కందుకూరు**

మహాకవి, కవికోకిల, విశ్వనరుడు గుర్రం. జాషువా 129వ జయంతి సందర్భంగా కందుకూరు వైసిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జాషువా సాహిత్య సాంస్కృతి సంస్థ అధ్యక్షులు ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ జాషువా పుట్టుకలోనే సామాజిక విప్లవం ఉంది. కుల కట్టుబాట్లను ఎదిరించి అసమానతలు, వివక్షతలపై సాహిత్య యుద్ధం సాగించిన యోధుడు మహాకవి గుర్రం జాషువా అని అన్నారు. తొలుత మహాకవి చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రావులకొల్లు బ్రహ్మానందం, గణేషం గంగిరెడ్డి, జిల్లా కార్యదర్శి చీమల వెంకట రాజా, జిల్లెల్లమూడి కోటేశ్వరరావు, మల్లెబోయిన శివకుమార్, విజయ్.ప్రసన్న కుమార్, తదితరులు పాల్గొన్నారు.



కందుకూరులో

## చంద్రబాబు మనస్సు మార్చాలని వైసిపి పూజలు

**ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి** :ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మనస్సు మార్చాలని వైసిపి నేతలు జిల్లా వ్యాపితంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం నెల్లూరు నగరంలోని మాగుంట లేఔట్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి, రూరల్ ఇన్‌ఛార్జి ఆనం విజయ్ కుమార్ రెడ్డితో కలిసి ప్రాయశ్చిత్త పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కల్తీ నెయ్యితో తిరుమల లడ్డు తయారు చేశారంటూ చంద్రబాబు నోటికొచ్చినట్టు ఆరోపణలు చేశారని కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. చంద్రబాబు అసత్య ప్రచారంతో హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. లడ్డులో కల్తీ నెయ్యి లేదంటూ సాక్షాత్తు టీటీడీ ఈవో శ్యామల రావే చెప్పారని గుర్తు చేశారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి కాకాణి

**ప్రజాశక్తి-కందుకూరు**:వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కందుకూరు నియోజకవర్గం ఇన్‌ఛార్జి బుర్ర మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో స్కందపురి జనార్దన్ స్వామి గుడి లో ప్రత్యేక పూజలలో వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ తిరుమల పవిత్రతను,స్వామివారి ప్రసాదం విశిష్టతను,వెంకటేశ్వరస్వామి వైభవాన్ని,టీటీడీ పేరు ప్రఖ్యాతులను,వేంకటేశ్వరస్వామి ప్రసాదమైన లడ్డూ పవిత్రతను, రాజకీయ దుర్బుద్ధితో ప్రచారం చేశారన్నారు. కార్యక్రమంలో రావులకొల్లు బ్రహ్మానందం, తోకల కొండయ్య, షేక్ రఫీ, ముప్పవరపు కిషోర్, గణేశం గంగిరెడ్డి, చీమల వెంకటరాజా, తదితరులు పాల్గొన్నారు.

## రేబిస్ వ్యాధి నివారణపై అవగాహన


**ప్రజాశక్తి-నెల్లూరు** :మనిషి జంతువులపై రేబిస్ ప్రభావం గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సర్వేలైన్స్ ఆఫీసర్ డాక్టర్ సింగంశెట్టి భాస్కర్ అన్నారు. బ్లాక్ బోర్డ్ మిత్రమండలి సి.పి అండ్ పి.హెచ్.పి.డబ్ల్యు.ఎ సంయుక్త ఆధ్వర్యంలో వెంకటేశ్వర పురంలోని శ్రీవిశ్వభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో రేబిస్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ప్రారంభించిన డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ రేబిస్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.కార్యక్రమంలో డా. డి.ప్రమోద్, స్కూల్ కరస్పాండెంట్ పి.ఇమ్రాన్ ఖాన్, సనాఉల్లా, శివప్రసాద్, మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికవర్‌లో ప్రపంచ గుండె దినోత్సవం

**ప్రజాశక్తి-నెల్లూరు**:నగరంలోని మెడికవర్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి లో శనివారం ప్రపంచ గుండె దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలు మెడికవర్ కేన్సర్ ఇనిస్టిట్యూట్ సెంటర్ హెడ్ డాక్టర్ బింధు రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు ప్రపంచ గుండె దినోత్సవ విశిష్టతను తెలియజేశారు. హాస్పిటల్ లోని ఆడిటోరియంలో యోగా ఫర్ హెల్తీ హార్ట్ అనే థీమ్ తో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ యశ్వంత్ రెడ్డి, నర్సింగ్ హెడ్ శైలజ, మార్కెటింగ్ హెడ్ సతీష్ , పిఆర్ఓ చందు వర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

## మతోన్మాదాన్ని తరిమికొడదాం

**ప్రజాశక్తి-నెల్లూరు**:డివైఎఫ్ఐ నగర కమిటీఆధ్వర్యంలో ఈరోజున 117వ భగత్ సింగ్ జయంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు అర్పించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమాలని ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహ, రమణ మాట్లాడారు.కార్యక్రమంలో మాజీ డివైఎఫ్ఐ నాయకులు అల్లం పాటు శ్రీనివాసులు, పి సూర్యనారాయణ, జగన్నాథం, డివైఎఫ్ఐ 15వ డివిజన్ కార్యదర్శి తిరుపతి, జగదీష్, అధ్యక్షుడు కళ్యాణ్ చరణ్, నరేంద్ర, విష్ణు తదితరులు పాల్గొన్నారు



నివాళులర్పిస్తున్న నాయకులు

## ఈవిఎం గోడౌన్లలో తనిఖీ

**ప్రజాశక్తి-నెల్లూరు**: ఈవిఎంల గోడౌన్ల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఉంచాలని కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. త్రైమాసిక తనిఖీల్లో భాగంగా శనివారం సాయంత్రం స్థానిక ఆర్‌డిఓ కార్యాలయ ప్రాంగణంలోని ఈవీఎంల గోడౌన్లను రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.

## వైసిపి నాయకుల పూజలు

**ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు** :అత్యంత పవిత్రమైన తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి లడ్డును అపవిత్రం చేసిన పాపం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిదేనని వైసిపి నాయకులు పేర్కొన్నారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మండల వైసిపి నాయకులు శనివారం ఆలయాల్లో పాపప్రక్షాళన పూజలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర డెయిరీ మాజీ చైర్మన్ చిల్లకూరు సుధీర్ రెడ్డి, ప్రసూన దంపతులు, జై గౌడ్ సంఘం జిల్లా అధ్యక్షులు మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్ లు మాట్లాడుతూ శ్రీవారి లడ్డు విషయంలో అబద్ధపు ప్రచారంతో మహాపచారం చేసిన పాపం చంద్రబాబు దేనని ఈ విషయంలో ప్రజ్ఞలు అ మాయకులని చెప్పారు. కార్యక్రమాల్లో వైసిపి నాయకులు, శేషమ్మ, చిరంజీవి గౌడ్, రాయపు శీనయ్య, తిరవళ్ళూరు వెంకటేశ్వ ర్లు, తిరవళ్ళూరు ఈశ్వరయ్య, ఎంబేటి సంధ్య, అడపాల అవినాష్ రెడ్డి, అడపాల రామ్మోహన్ రెడ్డి, , కార్యకర్తలు పాల్గొన్నారు.

## గృహనిర్మాణాలు పూర్తి చేయాలి

**ప్రజాశక్తి-గుడ్లూరు**: గృమండలంలో అసంపూర్తిగా ఆగిపోయిన గృహాలన్నీ పూర్తిస్థాయిలో నిర్మించుకునే లబ్ధిదారులకు ఆగిపోయిన బిల్లులు మంజూరు చేస్తామని ఎంపీడీఓ తెలియజేశారు. 2014 నుంచి19 వరకు2019 నుంచి 24 వరకు గహ నిర్మాణ శాఖ లబ్ధిదారులకు మంజూరు చేసిన గృహాలన్నీ పూర్తిస్థాయిలో నిర్మించుకునేందుకు అవసరమైన నిధులు మెటీరియల్ అందిస్తామని అధికారులు తెలిపారు.

## విజేతలకు బహుమతులు ప్రదానం

**ప్రజాశక్తి-గుడ్లూరు**: మండలం చేవూరు కి చెందిన క్రీడాకారులు కందుకూరు డివిజన్ స్థాయిలో జరిగిన క్రీడల్లో విజేతలైన క్రీడాకారులకి రామదూత ఆశ్రమం నిర్వాకులు శనివారం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రంలో తనిఖీ

**ప్రజాశక్తి ఉలవపాడు**: మండల కేంద్రమైన ఉలవపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో కేంద్రాన్ని కందుకూరు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రియం వధ ఆకస్మిత తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరీష్, డాక్టర్ ఐశ్వర్య, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు వెలుగు ఎపిఎంగా సురేష్

**ప్రజాశక్తి-కందుకూరు**: మండల వెలుగు ఏపీఎంగా టి. సురేష్ శనివారం బాధ్యతలను చేపట్టారు. పొన్నలూరు మండలం నుంచి బదిలీలో భాగంగా ఆయన కందుకూరుకి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎపిఎం టి. శ్రీనివాసులు పొన్నలూరు మండలానికి బదిలీపై వెళ్లారు. సిసి ప్రశాంత్ కోవూరు క్లస్టర్ నుంచి పొన్నలూరు మండలం వేంపాడు క్లస్టరు, పి అంజయ్య కందుకూరు క్లస్టర్ నుంచి పొన్నలూరు మండలం ఇప్పగుంట క్లస్టర్ కు బదిలీ అయ్యారు.

## పోలీస్ క్వార్టర్స్‌లో పరిశీలన

**ప్రజాశక్తి-నెల్లూరు**: మూలాపేటలోని పోలీస్ క్వార్టర్స్ ను ఎస్పి కృష్ణకాంత్ పరిశీలించారు. శనివారం ఆయన పోలీసు క్వార్టర్స్‌ను పరిశీలించిన అనంతరం పోలీసు కుటుంబాలతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీసు కుటుంబ సభ్యుల నుంచి తెలుసుకున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

# పెట్రోపైప్ లైన్ పేరిట రైతులకు అన్యాయం

**ప్రజాశక్తి-నెల్లూరు**:కృష్ణపట్నం పోర్ట్ నుంచి హైదరాబాద్‌కు ఏర్పాటు చేయు భారీ పైప్ లైన్ పేరిట రైతులకు అన్యాయం చేయడం సబబు కాదని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ,రైతు సంఘం ,కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో పల్లిపాడు రైతులు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో కలిసిన రైతులు సంఘాల నాయకులు మాట్లాడుతూ పల్లెపాడు గ్రామంలో ఆయిల్ పైపులైన్ వలన రైతులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని, రిజిస్ట్రేషన్ వాల్యూ ప్రకారం కాకుండా బహిరంగ మార్కెట్ వాల్యూపై నాలుగు రెట్లు అదనంగా రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు .పైప్ లైన్లను భూమికి 5 అడుగులలో మాత్రమే వేస్తున్నారని దీనివలన భవిష్యత్తులో రైతులతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు సైతం నష్టం చేకూరుతుందని ప్రాణ హాని కలిగే అవకాశం ఉందని వాపోయారు. భూమికి 15 అడుగుల లోతుల్లో పైప్ లైన్లను ఏర్పాటు చేసి మార్కెట్ వ్యాల్యూ కి నాలుగు రెట్లు అదనంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ పైప్ లైన్ వేసిన ప్రాంతంలో వరి పంట తప్ప టెంకాయ చెట్లు, మామిడి, జొన్న ,రొయ్యలు, చేపల చెరువులు వేయడానికి వీల్లేకుండా ఉందన్నారు. దీనివలన రైతులకి భారీ నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. రైతుల సమస్యపై కలెక్టర్ జోక్యం చేసుకోని బిహెచ్‌పిఎల్ యాజమాన్యంతో మాట్లాడి రైతులకి న్యాయం చేకూరే విధంగా చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రైతులు రామ్మోహన్ రెడ్డి, పట్నం సతీష్, నాయుడు రమేష్ రెడ్డి,పట్నం రమేష్, గుమ్మడి ప్రభాకర్, వలిమేటి శ్రీనివాసులు, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర రాజగోపాల్ ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమ్మరాజు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గురునాథం, తుళ్లూరు గోపాల్ సిఐటియు జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి టి.వి.వి. ప్రసాద్ ,కె అజయ్ కుమార్, దామోదర్ రెడ్డి ఇందుకూరుపేట సిపిఎం కార్యదర్శి కోటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు ప్రభాకర్ రెడ్డి, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.




కలెక్టరేట్ వద్ద నాయకులు, రైతులు ఉన్న దృశ్యం

# నారాయణలో అధునాతన శస్త్రచికిత్స

**ప్రజాశక్తి-నెల్లూరు**

దీర్ఘకాలంగా బాధిస్తున్న అరుదైన జబ్బుకు అధునాతన పద్ధతితో నారాయణ హాస్పిటల్ వైద్యులు నిర్వహించిన శస్త్ర చికిత్సలు విజయవంతమయ్యాని నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి. హరిప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నారాయణ వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు మీడియాకు తెలియజేశారు. ఈ సందరంగా డాక్టర్ జి రమేష్ బాబు మాట్లాడుతూ నగరానికి చెందిన ప్రసాద్ అనే వ్యక్తి తలనొప్పి , ఎడమ ముక్కు నుంచి నీరు కారడం, ఊపిరి సక్రమంగా తీసుకోలేని ఇబ్బందులు పడుతుండేవాడన్నారు. జలుబు చేసిన ప్రతి సారీ చలి, జ్వరం, తీవ్రమైన నొప్పులు సమస్యలు ఎక్కువ కావడంతో వైద్య చికిత్సల నిమిత్తం నారాయణ వైద్యశాలకు వచ్చారన్నారు. ఈ వ్యక్తి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన నిర్ధారణ పరీక్షలు చేసి ఓ రకమైన సంక్లిష్టమైన వ్యాధిగా నిర్ధారించామన్నారు.దీని వల్ల ఇన్‌ఫెక్షన్ సోకి తీవ్ర అనారోగ్యానికి గురి అవుతారన్నారు. ఎటువంటి కుట్టు, కోత లేకుండా ముక్కు నుండి ఎండోస్కోపిక్ పద్ధతిలో డాక్టర్ జి. విద్యాసాగర్ పర్యవేక్షణలో చెవి, ముక్కు , గొంతు వ్యాధుల విభాగంలోని సహ వైద్యులు డాక్టర్ ఇంద్రనీల్ రెడ్డి, డాక్టర్ హిమజ సహకారంతో తక్కువ సమయంలో శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించా మన్నారు. ఆరోగ్యశ్రీ వర్తించని వారికి సైతం నారాయణ ఆరోగ్యమస్తు పథకంలో చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఇ.ఎన్.టి విభాగాదిపతి డాక్టర్ కష్ణచైతన్య, వైద్యులు డాక్టర్ ఇంద్రనీల్, డాక్టర్ హిమజ, మత్తు వైద్యులు డాక్టర్ షైనీ హాస్పిటల్ ఎజిఎం శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్లు

## బంగారం పేరుతో మోసం

**- నిందితుడిపై చర్యలు తీసుకోవాలని బాధితురాలి ఆవేదన**



**ప్రజాశక్తి-కావలి** : బంగారు తక్కువ రేటుకు ఇప్పిస్తానని కోటి యాభై లక్షల రూపాయలు తీసుకుని మోసగించిన దేవరకొండ సుధీర్, అలియాస్ అజయ్‌కుమార్‌పై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని బాధితురాలు కత్తుల వనజ తన ఆవేదనను వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్‌లో ఆమె మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కూటమి ప్రభుత్వంపై తమకు నమ్మకం ఉందని ఉన్నతాధికారులు తన కేసును పరిశీలించి న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో ఆమె కుటుంబ సభ్యులు వెంకటేష్ పాల్గొన్నారు.

## 'సార్డ్' ఆధ్వర్యంలో శ్రమదానం

**ప్రజాశక్తి-కావలి** : సార్డ్ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ ఆవరణంలో శనివారం మొక్కలు నాటి, వ్యర్థాలను ఏరివేసే కార్యక్రమం చేపట్టారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి కర్తవ్యం అని, కాబట్టి తాము ఉంటున్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ వ్యాధులకు దూరంగా ఉండాలని, సార్డ్ ప్రాజెక్ట్ మేనేజర్ రూత్ దేవోమ తెలిపారు. కార్యక్రమంలో హాస్పిటల్ డాక్టర్ పద్మావతి, డాక్టర్ ప్రసాద్, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ విఠల్, నాగలక్ష్మి, ఐ.సి.టి.సి. సిబ్బంది రవీంద్ర, రజని, ప్రసాద్, సార్డ్ సిబ్బంది హేమలత, ప్రశాంతి, గౌతమి, సునంద, కవిత, అనిత పాల్గొన్నారు.

## 'సంయుక్త' ఆధ్వర్యంలో సన్మానాలు



**ప్రజాశక్తి-కావలి** : సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో కావలి పట్టణం తుఫాన్ నగర్‌లోని సంయుక్త నృత్య కళానిలయంలో శనివారం ఎన్నికలలో ఉద్యోగోన్నతులు పొందిన వారిని సన్మానించారు. మనోహర్ రెడ్డి, ఒబ్బూరు శ్రీనివాసులు, జానకి రామిరెడ్డి, ఎన్.శ్రీనివాస రావులను, కావలి మున్సిపల్ న్యాయ విభాగ సలహాదారులుగా నియమితులైన సంయుక్త సేవా సంస్థ సభ్యులు అడ్వకేట్ పి వి శివప్రసాద్ రెడ్డిని, అఖిల భారత బ్రాహ్మణ మహాసంఘం జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన సంయుక్త సేవాసంస్థ సభ్యులు బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ ఎమ్.చంద్రశేఖర్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం గౌరవ అతిథిగా హాజరైన డిఎస్‌పి శ్రీధర్‌ని సంస్థ ఆధ్వర్యంలో ఎస్.ఐ.లు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గౌరవ అతిథిగా కావలి డిఎస్‌పి పి.శ్రీధర్, అతిథులుగా ప్రముఖ వ్యాపారవేత్త వేలూరు జయచంద్రనాయుడు, సంయుక్త సేవాసంస్థ సభ్యులు బుర్రా రఘుకుమార్‌రెడ్డి, ఆత్మకూరు కల్యాణ్, ఎంపిఎస్ ప్రసాదరావు, షేక్.ఖాదర్‌బాషా గంధం.ప్రసన్నాంజనేయులు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, సంయుక్త నృత్య కళానిలయం నాట్య గురువు గంగిపట్ల లిఖిత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరవ అతిథి డిఎస్‌పి పి.శ్రీధర్ మాట్లాడుతూ ఇటీవల ఎస్‌ఐ లుగా పదోన్నతి పొందిన పోలీస్ శాఖ వారిని ఇతర శాఖలలో పదోన్నతులు పొందిన వారిని సన్మానించడం సంతోషదాయ కమని తెలిపారు. అనంతరం నాట్య గురువు గంగపట్ల లిఖితను కూడా డిఎస్‌పి శ్రీధర్ సన్మానించి ఆశీస్సులు అందించారు. మరో అతిథి వేలూరు జయచంద్ర నాయుడు, సంస్థ సభ్యులు మాట్లాడారు. పిదప వెంటనే కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న డిఎస్‌పి శ్రీధర్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.

## రెండు బైకులు ఢీ

**ప్రజాశక్తి-వరికుంటపాడు** : రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఇరువురికి గాయాలైన సంఘటన మండలంలోని విరువూరు గ్రామ శివారులో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు. మండలంలోని పెదిరెడ్డిపల్లి ఎస్‌టి కాలనీకి చెందిన ఇంద్ర లక్ష్మణరావు బైక్‌పై ప్రకాశం జిల్లా పామూరుకి వెళుతుండగా, పామూరుకు చెందిన అబ్దుల్ బైక్‌పై పెద్దిరెడ్డిపల్లికి వెళుతూ ఇరువురు గ్రామ శివారులోని ఆంజనేయస్వామి గుడి సమీపంలో ఎదురెదురుగా ఢీకొన్నారు. దాంతో ఇరువురికి గాయాలయ్యాయి. హుటాహుటిన ఇరువురిని పామూరు వైద్యశాలకు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ముగిసిన సమావేశాలు

**ప్రజాశక్తి-ఉదయగిరి** : జమాతే ఇస్లామీ హింద్ ఉదయగిరి శాఖ, మహిళా విభాగం ఆధ్వర్యంలో ఒక నెలపాటు కొనసాగిన 'నైతికతే నిజమైన స్వేచ్ఛ' ఉద్యమంలో భాగంగా చేపట్టిన కార్యక్రమాలు శనివారంతో ముగిశాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రగతి జూనియర్ కళాశాలలో "స్వేచ్ఛ పేరుతో మోసపోవద్దు" అనే అంశంపై విద్యార్థులు రాసిన వ్యాసరచన పోటీల్లో గెలిచిన విద్యార్థులకు డాక్టర్ వేణుగోపాల్‌తో బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రగతి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భాస్కర్, రేడియన్స్ పాఠశాల కరస్పాండెంట్ మసూద్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు బీరువా బహూకరణ

**ప్రజాశక్తి-వింజమూరు** : మండల పరిధిలోని నల్లగొండలో ప్రాథమికోన్నత పాఠశాలకు గ్రామ సర్పంచ్ అన్నపురెడ్డి ప్రమీల వెంగళరెడ్డి పాఠశాలకు బీరువా, టేబుల్ ఆఫీసు సామాగ్రిని శనివారం బహూకరణ అందజేశారు. అందులో భాగంగానే విద్యార్థులకు విద్యాసామగ్రి వ్యాప్తి, పెన్నులు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కూడా ఉండాలని సర్పంచి ప్రధానోపాధ్యాయులు కొండల మధుసూదన రెడ్డి, సర్పంచ్ వెంటనే స్పందించి పాఠశాలకు ఆఫీసు సామాగ్రిని అందించడం అభినందనీయమని తెలిపారు.

## మౌలిక వసతులు కల్పనే ధ్యేయం

**ప్రజాశక్తి-ఉదయగిరి** : నియోజకవర్గంలోని 143 పంచాయతీలలో సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేసి ప్రతి పంచాయతీలో మౌలిక వసతులు కల్పించాలని ఎంఎల్ఎ కాకర్ల సురేష్ పంచాయతీరాజ్ శాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు. శనివారం నెల్లూరులోని ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో ఆశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. పంచాయతీరాజ్ శాఖ కావలి ఇఇ ఎ.వేణుగోపాల్, ఉదయగిరి డిఇఇ సిహెచ్ మణికుమార్, పిఆర్ఏ ఉదయగిరి డిఇఇ ఎన్ విశ్వేశ్వర రావు, వింజమూరు ఎఇ తిరుమలయ్య, కలిగిరి ఎఇ పి లక్ష్మీనారాయణ, ఉదయగిరి ఎఇ ఎన్ రాజు, జలదంకి ఎఇ ప్రసాద్ రావు, ఎఇఇ రాజశేఖర్ పాల్గొన్నారు.

## క్రీడా పోటీలకు విద్యార్థినులు ఎంపిక



**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్** : నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో 27వ తేదీన జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీల ఎంపికలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల బట్టేపాడు విద్యార్థులు బాలికల విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి అండర్-17 రెజ్లింగ్ విభాగంలో అర్హత, ప్రతిభ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక య్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పెంచలయ్య విద్యార్థులను, పిడి వెంకటకృష్ణయ్యను అభినందించారు.

## 'ఆర్ఎస్ఆర్'లో అవగాహన సదస్సు

**ప్రజాశక్తి - బిట్రగుంట** : బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో వరల్డ్ హార్ట్ డే సందర్భంగా శనివారం ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో సిఎస్ఐ డిపార్ట్‌మెంట్ పర్యవేక్షణలో హార్ట్‌పై అవగాహన సదస్సు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వివిఎన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపోలో హాస్పిటల్‌లో కార్డియాలజిస్ట్‌గా పని చేస్తున్న డాక్టర్ సల్మిలి నాణిక్ ఎమ్‌డి ముఖ్య అతిథిగా పాల్గొని హార్ట్‌కు సంబంధించి అవగాహన కల్పించారని తెలిపారు. కళాశాల ఎ.ఆర్‌వి రమణారెడ్డి, అన్ని విభాగాల అధిపతులు, అపోలో హాస్పిటల్ వైద్య బృందం, కావలి పిఆర్ఓ. మాధవ, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త కిరణ్ కుమార్ తదితరులున్నారు.

## కాశీపాలెం మార్కెట్‌కు ప్రత్యేక గుర్తింపు

**ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం** : పట్టణంలోని కాశీపాలెం మార్కెట్‌కు గతంలో ఓ ప్రత్యేక గుర్తింపు కలిగి ఉండేదని నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. కాశీపాలెంలోని మార్కెట్‌ను శనివారం ఆయన సందర్శించారు. ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరలో మార్కెట్‌ను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ప్రజాశక్తి-నెల్లూరు** : ప్రజలందరూ మన ఇంటి పరిసరాలతోపాటు మన గ్రామాన్ని, వార్డును, జిల్లాను, రాష్ట్రాన్ని, దేశాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని కెఎన్ఆర్ పాఠశాల సెకండ్ ఆఫీసర్ గుండాల నరేంద్రబాబు పేర్కొన్నారు. శనివారం ఇరుకళల పరమేశ్వరి దేవాలయం సమీపంలోని గణేష్ ఘాట్ ప్రాంతంలో, స్వర్ణాల చెరువు పరిసర ప్రాంతాల్లో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టారు.

## స్వీపర్, వాచ్‌మెన్లను కొనసాగించాలి

**ప్రజాశక్తి-నెల్లూరు** : నగరపాలక సంస్థ పాఠశాలలో పనిచేసే స్వీపర్ కం వాచ్ మెన్ లను, కంప్యూటర్ ఆపరేటర్లను యథావిధిగా కొనసాగించాలని బిఎవి నగర కమిటీ విజ్ఞప్తి చేసింది. శనివారం ఈ మేరకు కమిషనర్ సూర్యతేజను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బిఎవి నగర కమిటీ నాయకులు మాట్లాడుతూ పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచడం అసాంఘిక శక్తుల నుండి పాఠశాల పరిరక్షణను కాపాడడం కోసం ప్రతి మున్సిపల్ పాఠశాలకు ఒక స్వీపర్ కం వాచ్ మెన్ ఏర్పాటు చేశారన్నారు.

# పలు పోలీసు స్టేషన్‌లలో ఎస్‌పి పరిశీలన



ఉదయగిరిలో మాట్లాడుతున్న ఎస్‌పి కృష్ణకాంత్

**ప్రజాశక్తి-ఉదయగిరి** : స్థానిక సర్కిల్ కార్యాలయంతో పాటు పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్‌పి జి.కృష్ణకాంత్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు స్టేషన్ల పరిధులు, భౌగోళిక స్థితిగతులు, పరిసరాలను, పోలీసు స్టేషన్స్ మ్యాప్స్, చార్ట్‌లను, రిసెప్షన్ గదిని పరిశీలించారు. ఆవరణంలో పచ్చదనం పెంచాలని సూచించి, స్టేషన్స్ పరిధిలో ఉన్న హైవే, నేరశాంతి భద్రతల పరిస్థితులను పరిశీలించిన ఆయన రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశాలిచ్చారు. సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేసి ప్రమాదాలను తగ్గించాలని పోలీస్ అధికారులు తెలిపారు. ఈ సందర్శనలో ఎస్‌బిడి ఎస్‌పి శ్రీనివాసరావు, సిఐ వెంకటరావు, ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-జలదంకి** : జలదంకి పోలీసు స్టేషన్‌లో శనివారం ఎస్‌పి జి.కృష్ణకాంత్ శనివారం సందర్శించారు. పోలీసు స్టేషన్ పరిసరాలను, పోలీసు స్టేషన్ మ్యాప్స్, చార్ట్‌లను, పరిధులు, భౌగోళిక స్థితిగతులు, రిసెప్షన్ గదిని పరిశీలించి అనుమానాస్పద మరణాలు, హత్య, లైంగిక, వరకట్న వేధింపుల కేసులపై అలసత్వం లేకుండా దర్యాప్తు వేగవంతం చేయాలని ఎస్ఐ లతీఫున్నీసాకు సూచించారు. సందర్శనలో ఎస్.పి.తోపాటు సంబంధిత పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-మర్రిపాడు** : స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం ఎస్‌పి కృష్ణకాంత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను పూర్తి చేయాలన్నారు. సిబ్బందికి పలు సూచనలు సలహాలిచ్చారు.

**ప్రజాశక్తి-వరికుంటపాడు** : పోలీస్ స్టేషన్‌లో ఎస్‌పి జి.కృష్ణకాంత్ శనివారం పరిశీలించి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమానాస్పద మరణాలు, హత్య, లైంగిక, వరకట్న వేధింపుల కేసులపై అలసత్వం చేయవద్దని తెలిపారు. ఫిర్యాదుదారులు స్టేషన్‌కు వచ్చినప్పుడు వారితో పూర్వకంగా వారి సమస్యను అడిగి తెలుసుకోవాలన్నారు. ఎస్ఐ రగునాథ్, సిబ్బంది ఉన్నారు.

## ఇరిగేషన్ ఆస్తులను కాపాడాలి



పరిశీలిస్తున్న ఎంఎల్ఎ కాకర్ల సురేష్

**ప్రజాశక్తి-ఉదయగిరి** : భావి తరాలకు ఇరిగేషన్ ఆస్తులను అందించాలని, వాటి పరిరక్షణ బాధ్యత తీసుకొని రక్షణగా నిలిచి ఆస్తులను కాపాడాలని ఎంఎల్ఎ కాకర్ల సురేష్ ఇరిగేషన్ శాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు. శనివారం నెల్లూరులోని ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ ఇఇ ఆర్.వెంకటేశ్వర్లు, డిఇలు కె.చంద్రమౌళి, టి.రమణ రావు, ఎఇలు సిహెచ్ వేణు, కె.సురేష్, ఒ.మహేంద్ర, వై వెంకట సుబ్బయ్యలతో ఎంఎల్ఎ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న చెరువులను పరిరక్షించాల్సిన బాధ్యత మీ అందరిపైన ఉందని తెలిపారు. గుండె మడగల రిజర్వాయర్ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. అదేవిధంగా గండిపాలెం గేట్లు పరిస్థితి వెలుగొండ ప్రాజెక్ట్ వివరాలు, సోమశిల హైలెవెల్ రెండోదశ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వాటికి ఏమైనా అడ్డంకులుంటే ఇరిగేషన్ శాఖ మంత్రితో మాట్లాడి క్లియర్ చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పొలిటికల్ మేనేజర్ మాలేపాటి, సిబ్బంది పాల్గొన్నారు.

## టౌన్ ప్లానింగ్ అధికారికి సత్కారం

**ప్రజాశక్తి-కావలి** : కావలి పురపాలక సంఘం టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ (టిపిఒ)గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన "వివేక్"ను శనివారం నాయకులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో 30వ వార్డు టిడిపి ఇన్‌ఛార్జ్ గాధంశెట్టి వేణుగోపాల్, వారి మిత్రులు పాదర్తి నాగరాజు, జనసేన పట్టణ ఉపాధ్యక్షులు గాధంశెట్టి రవి, పెసల పవన్ కుమార్, తుమ్మలపెంట శ్రీనివాసులు, పెట్టిగాని రమేష్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## లేఅవుట్‌లో డిప్యూటీ కలెక్టర్ పరిశీలన



మాట్లాడుతున్న డిప్యూటీ కలెక్టర్

**ప్రజాశక్తి-ఉదయగిరి** : ఉదయగిరి, గండిపాలెం లేఅవుట్‌ల-లో 'మన ఇల్లు - మన గౌరవం' కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒ శ్రీనివాసరాజు విస్తృతంగా ఆకస్మికంగా శనివారం తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె సచివాలయం ప్రత్యేక అధికారి హౌసింగ్ ఎఇ వర్క్ఇన్‌స్పెక్టర్, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం లబ్ధిదారులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉందని లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సొంతింటి కలలను నెరవేర్చు కోవాలన్నారు. సర్పంచ్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర సాధనకు విద్యే తొలిమెట్టు

**ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం** : స్వర్ణాంధ్ర సాధనకు విద్య తొలి మెట్టు అని ఎంఇఒ పాతపాటి వెంకటరత్నం అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం ఎంఇఒ కార్యాలయంలో శనివారం "స్వర్ణాంధ్ర 2047"పై మండల స్థాయిలో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కవికోకిల గుర్రం జాషువా 129వ జయంతి సందర్భంగా నెల్లూరు జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం సాహిత్య సమ్మేళనంలో సత్కారం పొందిన సాహితీవేత్త, ఉపాధ్యాయులు గండికోట సుధీర్‌కుమార్‌ను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్ కుమార్, గైడ్ టీచర్ టి.వసంత, సిఆర్‌పి ఎస్. మల్లేశ్వర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుర్రం జాషువా జయంతి

**ప్రజాశక్తి-కావలి** : శనివారం వెంగళరావు నగర్ స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ప్రముఖ కవి రచయిత, ఉపాధ్యాయులు నవయుగ కవి చక్రవర్తి అయిన గుర్రం జాషువా జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం తెలుగు టీచర్ వై.రజని ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రచయిత, కవి సయ్యద్ హయ్యూల్ హయ్యూమ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు భాష బోధకురాలు వై.రజని మాట్లాడుతూ జాషువా కవి పరిచయం గురించి తెలియజేస్తూ సామాజిక పరిస్థితులపై ఎన్నో రచనలు చేసి జన చైతన్యం కలిగించిన ఘనుడని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ హయ్యూల్ హయ్యూమ్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారి టి.కొండారెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు బి.శాంతకుమారి, శర్వాణి, కె.ఎస్. అంజాద్ అలీ, ఐ.శ్రీనివాసులు, కె.ఏసు రత్నం, జె.గౌరిశంకర్, దుర్గ ప్రసాద్, వి.శ్రీనివాసులు, షేక్.రఫి, జి.శ్రీనివాసులు, తదితరులు పాల్గొని జాషువా జీవిత చరిత్రను తెలియజేశారు.

## వాటర్ కూలర్ అందజేత

**ప్రజాశక్తి-ఉదయగిరి** : పాఠశాలకు రూ.15 వేలు విలువచేసే హాట్ కోల్డ్ నార్మల్ వాటర్ డిస్పెన్సర్‌ను బహుకరించిన కల్లూరు జయసింహారెడ్డిని శనివారం ప్రధానోపాధ్యాయులు గాజులపల్లి సుబ్బారెడ్డి అభినందించారు. కార్యక్రమంలో బోడబండ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె ఖాదర్‌బాషా, ఉపాధ్యాయులు ప్రశాంతకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పలుచోట్ల భగత్ సింగ్ జయంతి




కావలిలో..

**ప్రజాశక్తి-కావలి** : విశ్వోదయ స్కూల్ వద్ద ఉన్న భగత్ సింగ్ విగ్రహం వద్ద శనివారం పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ముందుగా భగత్ సింగ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జవహర్ భారతి మాజీ ప్రిన్సిపాల్ టి.పోతురాజు మాట్లాడారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కరవది భాస్కర్, డాక్టర్ రామ్‌సెంటర్ కోఆర్డినేటర్ దొడ్ల మనోహర్ రెడ్డి, తాతిరెడ్డి, మాలకొండారెడ్డి, విజేత కాలేజీ ప్రిన్సిపల్ రహమతుల్లా, ఐ కేర్ స్వచ్ఛంద సంస్థ నాయకులు ఆ మంచి సుబ్బు, విద్యార్థి నాయకులు రసూల్, సురేష్, ప్రభు, హఫీజ్ తదితరులున్నారు.

**ప్రజాశక్తి-కావలి** : స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ భగత్‌సింగ్ జయంతి సందర్భంగా శనివారం జనతాపేట బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద ఎపి వ్యకాసం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి సిపిఐ కావలి పి.బోస్, కె.నరసింహ రావు, తిరపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-ఇందుకూరుపేట** : మన పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో కోకన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో భారతదేశ స్వాతంత్ర్యం వీరుడు భగత్‌సింగ్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరు రవీంద్రారెడ్డి భగత్‌సింగ్ చిత్రపటానికి నూలుమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యువత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ లబ్ధిదారులకు సదస్సు



తహశీల్దారును సన్మానిస్తున్న సర్పంచ్ చిన్న చెంచయ్య

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్** : అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణం కోసం "మన ఇల్లు-మన గౌరవం" కార్యక్రమంలో భాగంగా శనివారం మండలం లోని బట్టేపాడు సచివాలయం సచివాలయంలో తహశీల్దార్ వి.సుధీర్ ఆధ్వర్యంలో సర్పంచి చెరుకూరు చిన్న చెంచయ్య అధ్యక్షతన లబ్ధిదారులకు అవగాహన సదస్సును నిర్వహించారు. సర్పంచి చెరుకూరు చిన్న చెంచయ్య, తహశీల్దార్ సుధీర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసింహులు, విఆర్ఒ బికారి సాహెబ్, తదితరులున్నారు.

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్** : ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ అన్నారు. శనివారం కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని సచివాల యాల పరిధిలో "మన ఇల్లు - మన గౌరవం" కార్యక్రమాన్ని నిర్వహించారు. గృహ నిర్మాణాల లబ్ధిదారులను సమావేశపరిచి ఇంకను పూర్తి కావాల్సి ఉన్న ఇళ్లకు సంబంధించి వారితో మాట్లాడి త్వరిత గతిని ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవడానికి అవగాహన కల్పించారు. సర్పంచ్ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి అంకయ్య, ఇంజనీరింగ్ సహాయకులు హరీష్, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్** : మండలంలోని కరటంపాడు గ్రామంలో లేఅవుట్‌లోని ఆగి ఉన్న ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలని పంచాయతీ రాజ్ ఎఇ ఖాదర్ మస్తాన్ అన్నారు. శనివారం కరటంపాడు సచివాలయంలో మన ఇల్లు - మన గౌరవం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం సర్పంచ్ రేవతి అధ్యక్ష తన చేపట్టారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసింహులు, లబ్ధిదారులున్నారు.

**ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం** : ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని గృహ నిర్మాణ శాఖ ఎఇ పెంచలయ్య కోరారు. 'మన ఇల్లు - మన గౌరవం' అనే కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న జగనన్న లేఅవుట్ల లబ్ధిదారులతో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. జనసేన నాయకులు హరిరెడ్డి, ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి ఆదేశాల మేరకు విలియమ్స్‌పేట లేఅవుట్ లబ్ధిదారుల గృహాలను పరిశీలించారు. పెండింగ్ ఇళ్లను పూర్తి చేయాలని కాంట్రాక్టర్ శేషయ్యను ఆదేశించారు. ఎంపిపి మన్నేపల్లి శ్రీనివాసులు, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-మర్రిపాడు** : మండల కేంద్రంలోని లేఅవుట్లలో మన ఇళ్ళు - మన గౌరవం కార్యక్రమంలో భాగంగా శనివారం హౌసింగ్ లబ్ధిదారులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల హౌసింగ్ ప్రత్యేక అధికారి ప్రేమ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపిడిఒ నాగమణి, హౌసింగ్ ఎఇ రవి, సర్పంచ్ షేక్ బీబీజాన్, వైస్‌సర్పంచ్ చెన్నపనాయుడు, టిడిపి మండల అధ్యక్షులు జనార్ధన్‌నాయుడు, మాజీ అధ్యక్షులు నారాయణ, జనసేన మండలాధ్యక్షురాలు ప్రమీల, కార్యదర్శి మాధవ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, సురేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## 'చాకలకొండ' విద్యార్థులు ఎంపిక

**ప్రజాశక్తి-వింజమూరు**

స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరుగుతున్న జిల్లాస్థాయి యోగా పోటీలకు చాకలకొండ విద్యార్థులు ఎంపికయ్యారు. ప్రతిభ కనపరిచి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలుబోయిన రమేష్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. వీరికి ప్రత్యేక శిక్షణ ఇచ్చిన పిడి వెలుగోటి కృష్ణను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఆఫీసు సిబ్బంది సురా రామిరెడ్డి పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలు పరిశీలన

**ప్రజాశక్తి-కావలి**

అలహాబాద్‌లోని మోతీలాల్ నెహ్రూ నీట్లో గణితశాస్త్ర ప్రొఫెసర్ డాక్టర్ శివదత్ కుమార్ (డాక్టర్ బెహ్రా శ్రీనివాస్, హెడ్ ఆఫ్ జనరల్ సెక్షన్, గవర్నమెంట్ పాలిటెక్నిక్ గన్నవరం, రీసెర్చ్ గైడ్), కావలిలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం సందర్శించి సౌకర్యాలు, అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఉదారంగా రూ.25 వేలను అభివృద్ధి ప్రయోజనాల కోసం కాంట్రిబ్యూట్ చేశారు. కావలి గవర్నమెంట్ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.సుశీల్ కుమార్ ప్రియ, కళాశాల సిబ్బంది ప్రొఫెసర్ అందించిన సహాయానికి ఆయనకు చాలా కృతజ్ఞతలు తెలిపారు.

## మొక్కలు నాటిన స్వచ్ఛంద సంస్థలు

**ప్రజాశక్తి-కావలి**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న "స్వచ్ఛత హీ సేవా" 2024 కార్యక్రమంలో భాగంగా నెల్లూరు నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ ఎ.మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రహీం చారిటబుల్ ట్రస్ట్, ప్రియదర్శిని మహిళా మండలి, వి సేవా ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థల సహకారంతో శనివారం కావలి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో మొక్కలు నాటి, పరిసరాలలోని చెత్తను తీసేశారు. కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ పద్మావతి, హాస్పిటల్ డైరెక్టర్స్ పొబ్బా సాయివిఠల్, నాగలక్ష్మి, రహీం చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ మొహమ్మద్ అబ్దుల్ అలీం, ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్ ఖాదర్‌బీ, విసేవ ఫౌండేషన్ ఛైర్మన్ వినయ్ కుమార్ ఉన్నారు.

## విట్స్‌లో ఫ్రెషర్స్ డే వేడుకలు

**ప్రజాశక్తి-కావలి**

స్థానిక విట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో శనివారం కొత్తగా చేరిన విద్యార్థులని సీనియర్స్ ఆప్యాయంగా ఆహ్వానించారు. ఈ సి ఈ, సి ఎస్ ఈ, ఏ ఐ ఎం ఎల్, ఐ ఓ టి, ట్రిపుల్ ఐ టి, విభాగాలలో అడ్మిషన్ తీసుకున్న విద్యార్థుల నుద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శేషయ్య మాట్లాడారు. కళాశాలలో చేరిన విద్యార్థులకు కళాశాల ఛైర్మన్ దొడ్ల విద్యాధర్ కుమార్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ ప్రత్యూష రెడ్డి, అకాడమిక్ ఇన్‌ఛార్జి డి.లిఖిత్‌కుమార్ రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తమ ఆశీస్సులు తెలిపారు.

## సమస్యలను పరిష్కరించండి సారూ..

**ప్రజాశక్తి-కొడవలూరు**

కొడవలూరు పంచాయతీ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని పంచాయతీ 7వ వార్డు మెంబర్ శ్రీనివాసులు, ప్రజలు అంటున్నారు. సమస్యలు అధికారులు దృష్టికి తీసుకెళుతున్నప్పటికీ వారు పట్టించుకోవటం లేదని ఆవేదన చెందుతున్నారు. పంచాయతీ పక్కనే ఉన్న మురికి కాలువలలో పూడిక తీయకపోవడంతో అటు గ్రామ ప్రజలు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి పూడుకలు తీయించాలన్నారు.

## జవాబు పత్రాలు పరిశీలన

**ప్రజాశక్తి-ఉదయగిరి** : టీచర్స్ డైరీ ఎఫ్ఎ-1 జవాబు పత్రాలను ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు శనివారం పరిశీలించారు. మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల జి.చెరువుపల్లి పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఎఆర్ఆర్ ప్రభుత్వ హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలను పరిశీలించి గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు.

## పలుచోట్ల వైసిపి నాయకుల పూజలు



మర్రిపాడులో..

**ప్రజాశక్తి-మర్రిపాడు** : మండలంలోని రాజుపాలెం గ్రామంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం స్థానిక వైసిపి నాయకులు కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ముప్పాళ్ళ రాజా మాట్లాడుతూ రాజకీయ దురుద్దేశంతోనే తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కల్తీ జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూటమి నేతలు లేనిపోని రోపణలు చేసి పార్టీని బలహీన పరచేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. వైసిపి నాయకులు కృష్ణంరాజు, చెంచురాజు, మదన్, ప్రసాద్, చిన్న రామరాజు, నాగన్న యాదవ్, శ్రీనుయాదవ్, వెంకటేష్, సురేష్, రాము పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-ఉదయగిరి** : తిరుమల లడ్డుపై జగన్మోహన్ రెడ్డిపై నీచ రాజకీయాలు చేయడం టిడిపి కూటమి ప్రభుత్వానికి సిగ్గుచేటని జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయులు విమర్శించారు. శనివారం స్థానిక శివాలయంలో వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు మండల నాయకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సిఎం ఓబుల్ రెడ్డి, ఉప సర్పంచ్ ముత్తుజా, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతయ్య, వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ ఎస్దాని, సర్పంచ్ గౌస్ మొహిద్దీన్, మాజీ సర్పంచ్ అక్కులరెడ్డి, వెంగల్ రెడ్డి, పెంచలయ్య, ఎ ఎం సలీం, ఉప్పుటూరు శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-కోవూరు** : కోవూరు లక్ష్మినగర్‌లో వెలసివున్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అదేశాల మేరకు శనివారం మాజీ ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నల్లపరెడ్డి రజత్‌కుమార్ రెడ్డి, నిరంజన్ బాబురెడ్డి, చలపతి రాధాకృష్ణ రెడ్డి, సుబ్బారెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, నరసింహులురెడ్డి, అచ్యుత్‌రెడ్డి, నవీన్‌కుమార్ రెడ్డి, విజయకుమార్ యాదవ్, జెడ్‌పిటిసి శ్రీలత పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-బిట్రగుంట** : తిరుమల తిరుపతి దేవస్థానం స్వామి వారి ప్రసాదమైన లడ్డు విషయంలో తప్పు చేసిన వారికి శిక్ష పడాలని కోరుకుంటూ వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు శనివారం వినాయకుడి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపిపి మేకల సుజాత, జెడ్‌పిటిసి మద్దిబోయిన కీర్తన, మండల ఉపాధ్యక్షులు కూరపాటి మాధవరెడ్డి, మద్దిబోయిన పద్మావతి, సర్పంచులు ఉప్పల మాచర్ల, బత్తల శ్రీనివాసులు, ఎల్లకూరు శైలజ, ఎంపిటిసి ఏకే సుందర్ రాజు, అమిరిశెట్టి వెంకయ్య, మల్లీ మోహన్, సీనియర్ నాయకులు తుమ్మల రమణయ్య, మండల యువత అధ్యక్షులు మేకల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-కావలి** : తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డూను కల్తీ చేసి గత ప్రభుత్వం అపచారానికి వడికట్టిందని కావలి పట్టణ తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు ఆరోపించారు. శనివారం కావలి పట్టణంలోని టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం టిడిపి కావలి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, టిడిపి సీనియర్ నాయకులు తిరువీధి ప్రసాద్, జనసేన పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి విఠల్, బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ ఏగూరి చంద్రశేఖర్, అర్షియా బేగం, ఆత్మకూరి నాగరాజు, మంచాల ప్రసాద్, కోట వెంకట్, కావేటి చిన్నకోటయ్య, రఫీ అహ్మద్, ఏటూరి శివ కుమార్, టిఎన్ టియుసి శాంతి కుమార్, టిఎన్ఎస్ఎఫ్ శివ, కమ్మిశెట్టి రమణయ్య, వల్లేరి వెంకట కిరణ్, అక్కిల గుంట సూర్య ప్రకాష్, దేవరాల సురేష్, జనసేన నాయకులు మన్నేపల్లి రిషికేష్ పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-కావలి** : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు, మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం వైసిపి నాయకులు శ్రీశ్రీశ్రీ కలుగోళ శాంభవి అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కావలి పట్టణ, రూరల్ వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, కనుమర్లపూడి వెంకట నారాయణ, కలికి శ్రీనివాసులురెడ్డి, సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, గుడ్లూరు మాల్యాద్రి, పరుసు మాల్యాద్రి, అక్కిలిగుంట మాల్యాద్రి, పుల్లా శ్రీనివాసులురెడ్డి, గుర్రం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మధుకు జాతీయ పురస్కారం

**ప్రజాశక్తి-కావలి** : పట్టణానికి చెందిన గ్రామీణ వైద్యులు, ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ ఛైర్మన్ దామ మధు సూదనరావుకు శనివారం చిలకలూరి పేటలోని దత్తసాయి సన్నిధిలో శ్రీ షిర్డీ సాయి బాబా 189వ జయంతి సందర్భంగా జయజయ సాయి ట్రస్ట్ ఛైర్మన్ పూసపాటి బాలాజీ ఆధ్వర్యంలో ముఖ్య అతిథి ఎంఎల్ఎ పత్తిపాటి పుల్లారావు సమక్షంలో "శ్రీసాయి మహానుభావా" జాతీయ ఉత్తమ సేవ పురస్కారం అందుకు న్నారు. "మహానుభావా" అవార్డుకు తనను ఎంపిక చేసిన పూసపాటి బాలాజీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## వెలుగు సిబ్బందితో సమీక్ష

**ప్రజాశక్తి-ఉదయగిరి** : ఎన్‌టిఆర్ వెలుగు కాంతి పథకం సిబ్బందితో ఉదయగిరి ఏరియా కోఆర్డినేటర్ రాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన శనివారం స్త్రీ శక్తి భవనంలో ఎపిఎం ఖాజా రహంతుల్లా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎల్‌సి సిసిలు బాల గురవయ్య, సురేష్, సిసిలు రత్నకుమారి, అనిల్, శ్రీనివాసులు,చిట్టిబాబు, అకౌంటెంట్ విఒఎలు పాల్గొన్నారు.

# చిరుద్యోగులపై రాజకీయ వేధింపులు

**ప్రజాశక్తి-నెల్లూరు** : రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పార్టీ అధినాయకత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పోడద్దని జిల్లా నాయకత్వానికి, కార్యకర్తలకు సూచనలు చేస్తున్నట్టు పత్రికలకు ఊకదంపుడు ప్రకటనలు విడుదల చేస్తుంది. టిడిపి రాష్ట్ర నాయకత్వ ప్రకటనలు, సూచనలు ఏమాత్రం పట్టించుకోని టిడిపి జిల్లాస్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు మాత్రం చిరుద్యోగులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో వారికి అనుకూలంగా వ్యవహరించారంటూ కొందరు చిరుద్యోగులను అక్రమంగా విధుల నుంచి తొలగించి తమ ప్రభుత్వ హయాంలో తమ అనుచరులను నియమించుకుంటాం అంటూ రాజకీయ వేదింపులకు, మానసికంగా వేధింపు చర్యలకు పాల్పడుతున్నారు. ఈ వ్యవహారంపై ఆయా యూనియన్లు రాజకీయ నాయకుల తీరును తప్పుపడుతూ ఆందోళనలు చేస్తున్నా జిల్లా అధికార యంత్రాంగం మాత్రం పట్టిపట్టనట్లు వ్యవహరిస్తుంది. ఈ క్రమంలో కలిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రావులకొల్లు గ్రామం ఆశా వర్కరుగా విధులు నిర్వహిస్తున్న పందిటి విజయమ్మను అక్రమంగా తొలగించడాన్ని నిరసిస్తూ ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 30వ తేదీన కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ యూనియన్ ప్రకటించింది.

## వీక్షణం

రైతులకు సంబంధించిన వ్యవసాయ భూముల్లో వారి అనుమతులు లేకుండా దౌర్జన్యకరంగా అభివృద్ధి పనుల పేరుతో పెట్రోల్ పైపులైన్ల నిర్మాణం చేపట్టడం దుర్మార్గమని, ఈ పనులను అడ్డుకున్న రైతాంగానికి అండగా నిలిచిన సిఐటియు జిల్లా అధ్యక్షుడు టి.వి.వి. ప్రసాద్‌ను అక్రమంగా పోలీసులు అరెస్టు చేయడాన్ని సిపిఎం, సిఐటియు, డివైఎఫ్ఐ, ఎపి రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీలు ఖండించాయి. ఇందుకూరు పేట మండల పరిధిలోని వ్యవసాయ భూముల మధ్యలో ప్రారంభించిన పెట్రోల్ పైప్‌లైన్ పనులు ఆ ప్రాంత రైతులు అడ్డుకున్నారు. సమాచారం తెలుసుకున్న సిఐటియు, సిపిఎం, రైతు సంఘాల నాయకులు ఆప్రాంతానికి హుటాహుటిన చేరుకున్నాయి. కృష్ణపట్నం పోర్టు నుండి హైదరాబాదు సమీపంలోని మాధవరం వరకు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్) రూ.1962 కోట్ల వ్యయంతో 2 తెలుగు రాష్ట్రాల పరిధిలో 451 కిలోమీటర్ల పొడవున పైప్‌లైన్ ఏర్పాటు చేసేందుకు పనులు ప్రారంభించింది. ఇందుకూరుపేట మండల పరిధిలోని లేబూరు గ్రామంలో రైతులకు సంబంధించిన పంట పొలల్లో పెట్రోల్ పైప్‌లైన్లు ఏర్పాటు చేసేందుకు పోలీసు సహాయంతో పనులు ప్రారంభించేందుకు సిద్ధపడ్డారు. వాస్తవానికి ఈ వ్యవహారంపై ఆయా ప్రాంతాలకు చెందిన రైతాంగం తమకు అన్యాయం జరుగుతుందని, ఈ పనుల నిమిత్తం తమపంట పొలాలను వినియోగించడం వల్ల భవిష్యత్తులో అనేక ఇబ్బందులు ఎదురవుతాయని, తక్షణమే ఈ పనులు నిలిపివేసేందుకు ఉత్తర్వూలు జారీ చేయాలని కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖాలు చేశారు. పైపులైన్ పనులు నిలిపివేయాలని, కృష్ణపట్నం పోర్ట్ నుండి హైదరాబాద్‌కు ఏర్పాటు చేసే భారీ పైప్ లైన్ పేరిట రైతులకు అన్యాయం చేయడం సబబు కాదని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో పల్లిపాడు రైతులు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొంది, తెలుగు చలన చిత్ర పరిశ్రమలో సినీ గాయకుడిగా చెరగని ముద్ర వేసుకొని, అనేక మంది నూతన గాయకులను చిత్ర పరిశ్రమకు పరిచయం చేసిన ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం వర్ధంతి కార్యక్రమాలు రాష్ట్ర స్థాయిలో నిర్వహించాల్సిన ప్రభుత్వం ఆ దిశగా ఆలోచన చేయకపోవడాన్ని కళాకారులు తప్పుపడుతున్నారు. జిల్లాకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిన కళాకారుడికి ప్రభుత్వం ఇచ్చే గుర్తింపు ఇదేనా అని వాపోతున్నారు.